# మిగిలిన కోరిక

రచన :
శ్రీ సుధాబాబు.

టెంట్ చుట్టూ వున్న ఎలక్ట్రిక్ దీపాలు ఆసక్తి లేని కుర్రవాడి కునికిపాట్లు చదువులా మినుకుమినుకు మంటున్నై. ఆకాశంలో నక్షత్రాలు గమ్యస్థానం లేని మానవునిలా పరుగు పెడుతున్నాయ్. అక్కడక్కడ కీచురాళ్ళ ధ్వనులు ప్రశాంత ప్రకృతికి నిలయారావాలు కన్పిస్తున్నై. కీచురాళ్ళ ధ్వనులు నిర్దోషి అయిన మూగవాడి ఘోషలాగ వున్నాయి.

* * *

కైలాస్‌నాథ్ టెంట్ నించి చాలా దూరం పరుగెత్తుకవచ్చేడు. ఒక్కసారి అనుమానంగా వెను దిరిగి చూసేడు. ఎవరూ తనని అనుసరించటం లేదు. ఇంకా తను అక్కడ లేని విషయం ఎవరూ గుర్తించ లేదన్నమాట. తృప్తిగా నిట్టూర్చాడు నాథ్. తన కోరిక తీరతావని తప్పక అవకాశం వుందనుకొన్నాడు.

నాథ్ పరుగెడుతూనే ఆలోచిస్తున్నాడు. అతను అప్పటికే ఆయాసంతో రొప్పుతున్నాడు. భుజాన రైఫిల్ బరువు, నడుముకు ఒక వాటర్ బేగ్. తను యూనిఫారంలో వున్నాడు. త్వరలో ఈ యూనిఫారం తీసేస్తే తప్ప, లాభం లేదు.

తనలో ఎంత శక్తి వుడిగిపోయినా యీ కోరిక నెరవేరిందంటే చాలు. ఆ తరువాత తను మరణించినా బాధ లేదు. తన కోరిక తీరాలి.

ఆ ఒక్క కోరిక కోసం తన ప్రాణాలు తప్పక నిలుస్తాయి. అతని మెదడు తీవ్రంగా ఆలోచిస్తోంది. తల వెనక్కి తిప్పిచూశాడు నాథ్. తను టెంట్ నించి సుమారు 5 మైళ్ళు పరిగెత్తివుంటాడు. ఫరవాలేదు. అదొక చిన్న వూరు. సుమారు 200 యిళ్ళు వుంటాయ్. ఇక్కడ యూనిఫారం మార్చెయ్యచ్చు, అనుకుని ఒక గుడిశవైపు నడిచాడతను,

ఒక్క అరగంట గడిచేసరికి. నాథ్ సరిహద్దులు దాటేశాడు. ఇక తన నెవరూ గుర్తుపట్టలేరు. తను యూనిఫారం మార్చేశాడు. తనను ఈ సమయంలో రక్షించిన ఆ ముసలి వ్యక్తికి మనస్సులోనే వందనాలు చెప్పుకున్నాడు.

ఇక్కడవరకూ తను శ్రమించినదంతా ఒక తంతూ. ఇటుపైన తను చేయవల్సినపని మరోతంతు. ఆ తరువాత తనేమయినా బాధ లేదు.

అది నెరవేరుతుందా...?

అతని మనస్సు తహతహలాడుతోంది.

* * *

తన చిన్నప్పటి వాతావరణమంతా వుద్రేకపూరితమయినది, పల్లెటూరులో పెరిగేడేమో తనకు చదువు అబ్బలేదు. నాలుగో క్లాసు మాన్పించేశారు.

తనకు 18 ఏండ్ల వయస్సు వచ్చింది. తండ్రి పెళ్ళి నిశ్చయించటంతో అది జరిగిపోయింది. ఆ తరువాత ఆరు నెలలు గడిచాయి. అంతే అప్పుడే ఆ అఘోరం జరిగింది.

ఆరాత్రి తను ఎంత నిద్రపోదామన్నా నిద్ర రాలేదు. పైగా నిద్రపట్టినప్పుడు పీడకలలు.

మీ వ్యాపారస్తులవద్ద
ఉషా
బనియన్లు
అని గుర్తున్న బనియన్లు
మాత్రమే కావాలని
పట్టుపట్టండి.
మరే ఇతర రకాలూ దీనికి
సరితూగక, మీకు
సంతృప్తినిచ్చేది
నేడు ఇది ఒకటి
మాత్రమే.

USHA KNITTING COMPANY
TRADE MARK
USHA
BANIANS
TIRUPUR

* ఇప్పుడు ధారాళముగా దొరుకుచున్నది *

ప్రొద్దున్నే లేచి పందుంపుల్ల నోట్లో పెట్టుకొని తన పొలం గట్టమ్మట బయల్దేరాడు. ముఖం కడుగుదామని నీళ్ళకాలువలోకివంగి చూశాడు. సస్యశ్యామలమయిన భూమికంతటికీ నీరుయిచ్చే ఆ కాలువ, రక్తంతో నిండివుంది.

'మీ నాన్నని కరణగారి అల్లుడు పొడిచేశాడట' అన్నారు తమ పార్టీవాళ్ళు. తను గొల్లుమన్నాడు. ఆ తరువాత తనలో ప్రతీకారవాంఛ బయల్దేరింది. తను వుగ్రుడైపోయాడు. తను నేరాన్ని అంగీకరించాడు. యుద్ధం కనక ఇతర ఖైదీలతోపాటు పంపడానికి నిశ్చయించారు. ఇదీ తనకు విధించే శిక్ష. ఆఖరిసారిగా తను భార్యను కలుసుకొన్నాడు. ఆమె గర్భవతి. తనకు కొడుకుగాని పుడితే ఆదర్శవంతుడిగా తయారుచెయ్యమని చెప్పాడు. తనను గురించి విచారించవద్దన్నాడు.

తనభార్య గుడ్లనీరు కక్కుకొంది? ఆ తరువాత 20 ఏళ్ళు గడిచాయి. కానీ తనుయింకా మిలిటరీలోనే వుండిపోయాడు. తను యుద్ధంలో చేరినరోజున కొడుకు పుట్టాడని వార్తవచ్చింది అంటే ఈపాటికి 20 ఏళ్ళవాడన్నమాట. ఆ తరువాత తనభార్య అప్పుడప్పుడు వుత్తరాలు వ్రాసేది.

మళ్ళీ జర్మనీతో ఇండియాకి యుద్ధం వచ్చింది. ఈ యుద్ధంలో తనకు తీవ్రమయిన గాయాలు తగిలాయి. నెమ్మదిగా గాయాలు

మానాయి. కానీ తనకు బ్రతుకుతానన్న ఆశ అంతరించిపోయింది.

ఇక ఒకేఒక్క కోరికతో తప్పించుకొని వచ్చేడు. వేగంగా నడవసాగేడు నాధ్. ఎవరూ తన్ను అనుసరించటం లేదుగదాని వెనక్కి తిరిగిచూశాడు. ఎవరూ కన్పించటం లేదు. చాలాదూరం వచ్చేడు నాధ్.

అతనికి ఆయాసం వచ్చింది. చెట్టుకి నేర్లా బడ్డాడు. అతనికి ఎదురుగా కన్పించిన దృశ్యం తో మెదడు తిరిగిపోయినంతపని అయ్యింది. వెనుక ఏవో యిళ్ళు కాలిపోతున్నట్లున్నాయ్ పెనుమంటలు ఆకాశంలోకి వచ్చాయి, భయంకరమయిన దృశ్యం. అతను కొంచెం వూహించుకోడానికి యత్నించేడు. ఎవరో తనను వెంబడిస్తున్నారని భయపడ్డాడు. చుట్టూచూశాడు అంతే.

ఒక జీప్ హెడ్ లైట్ల కాంతి, ఇంకా సెర్చి లైట్ల కాంతి అతనికి అతిసమీపంగా వస్తోంది. సైరన్ స్పష్టంగా విన్పిస్తోంది.

వేగంగా పరుగుతీయటం ప్రారంభించాడు. అంతకంతకూ జీప్ వెనకనుండి వస్తోంది. ఒకే కోరిక అతనిలో అంతులేని బలాన్ని కల్గిస్తోంది.

అతనికి ఒకేఒక ఆశాజ్యోతి!
అదేకోరిక,
అతని చిగురి వాంఛ,
ఇంకా ఆశగానే వుంది.

అదే అతన్ని యింకా పరిగెత్తిస్తోంది. అతని కాళ్ళు చిట్లుతున్నాయ్. రక్తం కారుతోంది.

హఠాత్తుగా పెద్ద శబ్దం!
పొగ ఆవరించింది,
ఒకచావు కేక,
పొగలు విచ్చుకున్నాయ్!

యూనిఫారంలోవున్న ఒక ఆఫీసరు చేతిలో పొగలు గ్రక్కుతున్న రివాల్వరు వుంది.

ఎదురుగా నిస్సహాయస్థితిలో, గుండెల్నించి రక్తం ప్రవహిస్తూంటే, కోరిక మిగిలిపోయిన మానవుడు నాధ్ దీనంగా అరుస్తూ కన్పించేడు.

ఆ ఆఫీసరు కళ్ళలో ఎర్రజీరలు కన్పించినై. అతి సామాన్యమైన సంఘటన యిది అని అతని నిర్లక్ష్యమయిన కళ్ళు తెల్పుతున్నాయ్.

''బాబూ!'' దీనంగా అరచాడు నాధ్.

ఆ ఆఫీసరు నాధ్ వంక అదోలా చూశాడు.

''20 ఏళ్ళక్రితం నాతండ్రి ప్రాణాన్ని బలిగొన్న ఒకణ్ణి చంపేశాను. నిండు గర్భవతి అయిన నా భార్యను నిస్సహాయ స్తితిలో వదిలివేశాను. ఇరవై ఏళ్ళనించీ కోరికల్ని చంపుకుని బ్రతికేను. కానీ యిప్పుడు నా అవసాన దశలో నా కొడుకును చూద్దామనుకొన్నాను. నిజంగా నేను ఏ దురుద్దేశ్యంతోనూ పారిపోలేదు. నా కొడుకును చూద్దామని బయుద్దేరాను. అదే నేనుచేసిన అపరాధం. ఒక్క కోరిక బాబూ! నేను డ్రెస్ మార్చుకోడంలో సహాయపడిన ముసలివాడినిమాత్రం ఏమీ చేయకండి.'' ఆపుచేశాడు నాధ్.

''ఆ ముసలివాడి యింటిని సోదాచేశాము. నీ యూనిఫారం దొరికింది. అతన్ని ఎన్నిసార్లు అడిగినా జవాబు యివ్వలేదు. ఆ ముసిలి

వాడితోసహా ఆ యింటిని అంటించివేశాం." అన్నాడు ఆఫీసర్ వెక్కి వెక్కి ఏడుస్తూ—

"ఆ! అంటించేశారా." ఆతురతగా అన్నాడు.

"బాబూ! ఒక్క కోరిక. మాది ఆంధ్ర దేశంలో గోపన్నపాలెం. అక్కడగాని నా కొడుకు, భార్య కన్పిస్తే వారికి నా శుభాశీస్సులు అని చెప్పండి. ఇదే మీరు నాకు చేయవల్సిన సహాయం. బాబూ! తప్పక చెయ్యండి."

వణికే కంఠంతో "మీ పేరు" కంగారుగా అడిగేడు ఆ ఆఫీసరు.

"కైలాసనాథ్" అంతే. అస్తమించాడు ఒక అభాగ్యుడు. ఆఫీసరుగారి గుండెలు వేగంగా కొట్టుకొన్నాయి. చలించిపోయాడు. వణికిపోయాడు.

నీ ప్రాణాలు తీసినది ఆ కొడుకేనని చెప్పుకోడానికి సిగ్గుపడ్డ ఆఫీసరు గొంతుకలో అడ్డుపడిన ఏడుపుతో ఏదో గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు.

కోరికలు మిగిలిపోయిన నాథ్ కళ్ళు ఇంకా ఏదో వెతుకుతున్నాయ్.

కోరిక మిగిలిపోయిన మానవుడు నాథ్ మాత్రమే మిగిలిపోయాడు.

[ఈ కథలోని పాత్రల పేర్లు, ప్రదేశాలు సంఘటనలు కేవలం కల్పితాలు. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినవి కాదు. —సుధాబాబు.

Tel: "FRACTIONAL" : : Phone: 4909.

SIMPLE CONSTRUCTION. RELIABLE OPERATION.

SILENT RUNNING.

SKM ... SINGLE PHASE MOTORS.

SKP ... SELF PRIMING CENTRIPETAL PUMPS.

SKM/SKP UNIT ELECTRIC PUMPING SETS.

EACH UNIT IS THOROUGHLY TESTED BEFORE DESPATCH.

FOR DETAILS, PLEASE CONTACT MANUFACTORERS :

SRI KRISHNA FOUNDRY

PAPANAICKEN PALAYAM :: COIMBATORE-1.